# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

''ఏంటిసార్!. అన్ని పార్టులు బాగానే ఉన్నాయి. కొని కూడా ఎన్నో సంవత్సరాలు కాలేదు... అంటున్నారు. అయినా అమ్మేస్తున్నారేమిటి? కొత్తమోడల్‌ది ఏదైనా కొనాలనుకొంటున్నారా?''

సెకండ్ హ్యాండ్ వస్తువులు కొని, అమ్మే ఆ షాపులో పనిచేసే కుర్రాడి ప్రశ్న విని నిర్వికారంగా అతనివైపు చూశాను.

'చూసే ప్రాప్తం నాకు ఉండొద్దూ!' మనసులోనే అనుకొన్నాను. ఇంకా నయం.. షాప తను తెలిసినవాడే కాబట్టి సరిపోయింది. లేకపోతే ఎక్కడో దొంగిలించుకొని వచ్చానని అనుకొన్నా అనుకొంటారు.

అయినా ఇలాంటి విషయాలతో నా బుర్ర పాడుచేసుకోకూడదు. ముందు ముందు జరగబోయే మహా యజ్ఞానికి ఎంతో శ్రద్ధగా, జాగ్రత్తగా పనిచేయవలసిన అవసరం దానికి ఉంది. ఒక్కసారి తల గట్టిగా విదిల్చి, షాపు ఓనరు ఇచ్చిన డబ్బులు తీసుకొని బయటికి నడిచాను.

నా ఆప్తమిత్రుడిని.. నా శరీరంలో ఒక భాగాన్ని కోల్పోయినట్టుగా ఉంది. ఆఫీసు నుండి ఇంటికి వచ్చాక అదే నాకు కాలక్షేపం. నేను ఇంట్లో లేని సమయంలో నా శ్రీమతికి మంచితోడు, నా ఒక్కగానొక్క సుపుత్రుడికి అదే ఆటవస్తువు.. అదే ఫ్రెండు.. సర్వం అదే.

ఎన్ని సినిమాలు? ఎన్ని సీరియళ్ళు? ఎన్ని ప్రోగ్రా

## నాలాగా ఎందరో...?

- కె.రాధికారాణి



## జోడీ

ఓ బ్రహ్మావారి తనకో అపురూపమైన జోడీ కావాలని కంప్యూటర్ని ఇలా అడిగాడు.

''నా ప్రియురాలు చిన్నగా, క్యూట్గా, ఆకర్షణీయంగా ఉండాలి. వాటర్ స్పోర్ట్స్ అంటే ముచ్చటపడాలి. చక్కగా గ్రూపులో వయ్యారంగా నడవాలి.''

దానికి కంప్యూటర్ ఇలా జవాబిచ్చింది ''పెంగ్విన్ని పెళ్లి చేసుకో!''

## విశ్రాంతి

''నాకు చాలా అలసటగా, నీరసంగా వుంటోంది డాక్టర్. నన్నేం చేయమంటారు?'' అన్నాడు గవర్నమెంటు ఆఫీసులో పని చేసే క్లర్కు.

అతన్ని పరీక్ష చేసి చెప్పాడు ''మీకు బాగా రెస్టు కావాలి. వీలయినంత త్వరగా సెలవు క్యాన్సిల్ చేసుకుని ఆఫీసుకి వెళ్లిపోండి.''

## వేళాకోళం

సర్కసు చూసొచ్చాక సూర్యం, శేఖర్ అక్కడ జరిగిన అద్భుత విన్యాసాలు గురించి మాట్లాడుకుంటున్నారు.

''ఆ కత్తులు విసిరాడు చూసావా! వాడికొక్కటీ సరిగ్గా విసరడం రాదు'' అన్నాడు సూర్యం.

''ఆ అమ్మాయికి ఒక్కటీ తగలకుండా బాగానే విసిరాడుగా!'' అన్నాడు శేఖర్.

''ఆ అమ్మాయికి ఒక్క కత్తీ తగల్లేదు. అందుకే వేళాకోళంగా నవ్వుతోంది'' అన్నాడు సూర్యం.

## డబ్బు

''రంగడు డబ్బులు ఎక్కడ పెట్టినా కొట్టేస్తున్నాడండీ! వాడినుంచి ఎలా దాచాలో నాకు తెలియడంలేదు'' అంది భార్య దిగులుగా.

దానికామె భర్త తాపీగా జవాబిచ్చాడు ''వాడి టెక్స్టు బుక్కులో దాచి పెట్టు. అదొక్కటే వాడు ముట్టుకోనిది.''

-తటవర్తి రామచంద్రరావు (న్యూఢిల్లీ)


ములు? ఎన్ని చూసినా.. ఎన్నిసార్లు మళ్ళీ మళ్ళీ అవే చూసినా.. తనివి తీరేదికాదు. మా చిన్ని కుటుంబానికి అదో సుందర ప్రపంచం. అలాంటి అద్భుత.. అపురూపమైన వస్తువును.. డబ్బు అవసరం లేకపోయినా.. అంత ఖరీదైనది చూస్తూ చూస్తూ ఎవరికీ ఊరికినే ఇవ్వలేక సెకండ్హ్యాండ్ షాపులో అమ్మేయాల్సి వచ్చింది. దీనికి కారణమైన పరిస్థితులు నాకళ్ళముందు గిర్రున తిరగసాగాయి. అవే కారణాలు నన్ను మరింత కార్యోన్ముఖుడిగా చేస్తున్నాయి. ఈ విషయమై గత కొన్ని రోజులుగా మా ఇంట్లో జరిగిన విషయాలను మననం చేసుకొంటూ.. నా కర్తవ్యాన్ని నిర్వహించడానికి ముందుకు అడుగులు వేయసాగాను.

• • •

మిగతా పిల్లలందరూ హోమ్వర్క్లు ఎలా చేస్తారో తెలీదుగాని.. మా పుత్రరత్నం 'నాగ్' (నాకు, నా శ్రీమతికి ఇష్టమైన హీరో నాగార్జున పేరు పెట్టుకొన్నాం.. అంత సినిమాల ప్రభావం) మటుకు ఒక కన్ను టి.వి. మీద.. ఇంకో కన్ను పుస్తకంపైనా ఉంటుంది. ఎలా అని అడక్కండి.. కొన్ని కొన్ని విషయాలు చూస్తేగాని అర్థంకాదు. నా శ్రీమతి సరళ కూడా అక్కడే కొంచెం ప్రక్కగా కూర్చొని కూరలు తరుగుతూ టి.వి. చూస్తూ ఉంటుంది. బహుశా ఈ కళ మా వాడికి వాళ్ళ అమ్మ దగ్గర నుండి వచ్చి ఉంటుంది. ఎందుకంటే నేను కూడా వాళ్ళను చూసి 'ఒకే దెబ్బకి రెండు పిట్టలు'లాగా ఏక కాలంలో రెండు పనులు చేస్తే సమయం కలిసి వస్తుందని.. టి.వి. చూస్తూ షేవింగ్ మొదలుపెట్టాను ఒకసారి. దాని ఫలితం.. నా చెంపమీద ఇప్పటికీ ఉంది. మా ఆవిడకి మాత్రం ఎన్నిసార్లు టి.వి. చూస్తూ కూరలు తరిగినా ఎప్పుడూ మైనర్ ఆక్సిడెంట్ కూడా కాలేదు. కొన్ని విద్యలు కొందరికే చేతనవుతాయి మరి.

సాయంత్రం ఇంటికి రాగానే వేరే బజారు పనులు ఏమీ లేకపోతే స్నానంచేసి.. హాలులోని సోఫాలో మంత్రదండం (అదేనండీ.. రిమోట్)తో సెటిల్ అయిపోతాను. నాతోపాటు నా శ్రీమతి, సుపుత్రుడు రెడీ.

రిమోట్ కంట్రోలర్ ఎవరు కనిపెట్టారోగాని, వారికి ఎన్ని దండాలు పెట్టినా తక్కువే. టి.వి. స్విచ్ ఆన్ చేయాలన్నా.. ఆఫ్ చేయాలన్నా.. ఛానెల్స్ మార్చాలన్నా మనం మాటిమాటికి టి.వి. దగ్గరకి జంప్ చేయనవసరం లేకుండా ఈ మంత్రదండం సాయంతో కూర్చున్నచోటు నుంచే అన్నీ చేయవచ్చు.




ఇంతకీ మా సుపుత్రుడు ఏం చదువుతున్నాడో చెప్పలేదు కదూ! సెకండ్ స్టాండర్డ్. చదువులో మొదటి ఐదు ర్యాంకులలో ఉంటూ ఉంటాడు. అన్ని విషయాలలో తెలివితేటలు అమోఘం. నా శ్రీమతి స్కూలు చదువుతో ఫుల్స్టాప్ పెట్టేసింది. ఇంక నేనేమో డిగ్రీతో ఒక ఉద్యోగం సంపాదించుకోగలిగాను. చింత లేని కాపురం.. చిన్నారి కాపురం.

నా సోఫా ప్రక్కనే టెలిఫోన్ ఉంటుంది. టి.వి. చూస్తూ మధ్యలో ఫోన్ వస్తే ఎవడు లేస్తాడు చెప్పండి?

ఒకరోజు ఫోన్ వస్తే టి.వి. వాల్యూమ్ తగ్గించి, (మంత్రదండం ఉందిగా..) ఫోన్ రిసీవ్ చేసుకున్నాను. ఫోన్ చేసింది మా మేనేజరు కావడంతో టి.వి. మీద నుంచి ధ్యాస మళ్ళించి శ్రద్ధగా ఆయన ఆఫీసు విషయాలు అడుగుతుంటే చెప్పసాగాను.

ఫోన్ పెట్టేసి టి.వి.వైపు చూసి షాక్ అయ్యాను. బహుశా నేను ఫోన్ లిఫ్ట్ చేస్తూ ఏదో ఛానెల్ నొక్కేసి ఉంటాను. ఇంగ్లీషు సినిమాలో బెడ్రూమ్ సీను.. అది కూడా చాలా హాట్ హాట్గా ఉన్నది టి.వి. తెరమీద కనబడుతోంది.

కూరలు తరగడం అయిపోయింది కాబోలు.. నా శ్రీమతి వంటింట్లోకి వెళ్ళింది. నా సుపుత్రుడు మామూలుగా రెండు కళ్ళతో వాడి పని చేస్తూనే ఉన్నాడు. ఇలాంటి సినిమాలు సాధారణంగా నేను పెట్టను. అయినా ఛానెల్స్ మారుస్తున్నప్పుడు ఒకటీ.. అరా సీన్లు కనబడుతూనే ఉంటాయి. ఈమధ్య తెలుగు సినిమాలు, టి.వి. ప్రోగ్రామ్లలో కూడా భయంకరమైన సంభాషణలు, జుగుప్సాకరమైన సీన్లు ప్రసారమవుతున్నాయి. టి.వి.లో ఇలాంటివి వస్తేమాత్రం నేనూరుకోను. ఉందిగా మంత్రదండం, ఛానెల్ మార్చేస్తాను. ఈ విషయంలో నా భార్యా, పిల్లాడు.. ఎవరూ ఎదురుచెప్పరు. వారికి కావలసింది ఏదో ఒక కాలక్షేపం మాత్రమే.

ఇంతకీ నా మంత్రదండం ఏదీ?

సోఫాలో అటూ ఇటూ చూశాను.. కనబడలేదు. టి.వి. స్టాండ్లో లేదు. వంగి సోఫా కిందికి చూశాను. నా ఒళ్ళో నుండి కాళ్ళమీదకు జారి సోఫా క్రింద పడినట్టుంది. మొత్తానికి తొందరగానే దొరికింది. ఆనందంతో సోఫాలో కూర్చొని బాణం ఎక్కుపెట్టే వీరుడిలాగా.. ట్రిగ్గర్ నొక్కే యోధుడిలాగా.. ఛానెల్స్ మార్చే స్విచ్మీద చేయిపెట్టి టి.వి.వైపు గురిపెట్టాను.

''ఆ సీను అయిపోయింది నాన్నా! నువ్వు అంతగా కంగారు పడనవసరంలేదు..'' కూల్గా చెప్పాడు నాగ్.

అదిరిపడ్డాను. కొంపదీసి వీడు త్రినేత్రుడు కూడా కాదు కదా! వాడి రెండు కళ్ళతో పనిచేసేది కాక.. నామీద కూడా ఒక చూపు పారేశాడన్నమాట. అంటే వాడి లోకంలో వాడున్నాడులే అని రోజూ నేను, నా శ్రీమతి కనుసైగలు చేసుకోవటం కూడా వాడు మూడోకంటితో గమనిస్తున్నాడన్నమాట! మూడు కళ్ళే ఉన్నాయో! మహేంద్రుడిలాగా ఒళ్ళంతా కళ్ళు ఉన్నాయో!

మొదటి అనుభవం సమాప్తం.

• • •

''నాన్నా! తృప్తి అంటే ఏమిటి?'' ప్రొద్దున్న చదువుకుంటూ అడిగాడు నాగ్. ప్రొద్దున్నే ఒక అరగంట, గంట కూర్చొని పాఠాలు చదువుకుంటాడు.. ఎవరూ చెప్పనవసరం లేకుండానే. చాలామంది తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలచేత పుస్తకం తెరిపించడానికి చాలా కష్టపడుతుంటారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడినే.

''తృప్తి అంటే ఏంటి నాన్నా?'' రెండోసారి అడిగాడు నేను ఎంతకీ సమాధానం చెప్పక పోయేటప్పటికి.

''తృప్తి' అంటే ఏ విషయంలోనైనా పరిపూర్ణత లభిస్తే మనకు కలిగే ఒక అనుభూతి. ఉదాహరణకి నువ్వు పొట్ట నిండుగా మంచి భోజనం చేశావనుకో, ఎలా ఉంటుంది? తృప్తిగా.. ఆనందంగా ఉంటుంది. నువ్వు బాగా చదివి క్లాసులో ఫస్ట్ వచ్చావనుకో.. నీకెలా ఉంటుంది? తృప్తిగా ఉంటుందా? లేదా? క్లాసులో నువ్వే అందరికన్నా బాగా చదివేవాడివి అని నీకు నువ్వే ఆనందిస్తావా? లేదా? అదే తృప్తి అంటే. అర్థమైందా?'' అన్నాను.

వాడు తల వూపేటప్పటికి.. వాడి సందేహం తీర్చగలిగానన్న తృప్తి నాకు కలిగింది. ఎంతసేపూ స్కూల్లో టీచర్ల పైనే బాధ్యత ఉంచితే ఎలా? తల్లిదండ్రులుగా మనం కూడా పిల్లల చదువులను గమనిస్తూ ఉండాలి.

'శక్తి' అన్నా 'బలం' అన్నా ఒకటేనా నాన్నా! ఇంకో రోజు అడిగాడు నాగ్. వాళ్ళ అమ్మ తీర్చలేని సందేహాలను నాదగ్గరకు తీసుకువస్తాడు వాడు.

''మనం ఏదైనా పని చేయాలంటే శక్తి కావాలి. మనం ఏదైనా పని చెయ్యటానికి శక్తిని కలిగి ఉన్నామంటే బలం కలిగి ఉన్నామనే. మనం బలంగా ఉన్నామంటే ఏదైనా పని చేయటానికి శక్తిని కలిగి ఉన్నట్టే. వేరు వేరు సందర్భాలలో ఒక్కసారి ఉపయోగించినప్పటికీ ఒకే అర్థాన్ని కలిగి ఉంటాయి రెండు పదాలు.'' చెప్పాను నేను.

ఇలా సమాధానం చెప్పున్నప్పుడు నాకు ఎంతో తృప్తిగా ఉంటుంది. అందుకే అంటారు.. ''తల్లిదండ్రులు విద్యావంతులైతే.. పిల్లలు కూడా వృద్ధిలోకి వస్తారని.'' తొందరలోనే నాకో అనుభవం ఎదురవబోతోందని నాకు తెలీదుమరి.

సాయంత్రం నేను ఆఫీసు నుండి వచ్చేటప్పటికి రన్నింగ్ రేస్ జరుగుతోంది. నా శ్రీమతి పాలగ్లాసుతో నా పుత్రరత్నం వెనకాల పరుగెడుతోంది. వాడు కార్ల్‌లూయీస్‌లా, వాళ్ళ అమ్మ పి.టి. ఉషలా.. మా ఇంట్లో ఏదో గేమ్ జరుగుతున్నట్లు.. నేను ఒక ప్రేక్షకుడిలా.. ఎవరు గెలుస్తారా? అన్నట్లు చూడసాగాను.

నా ఉత్సాహాన్ని భగ్నం చేస్తూ.. నన్ను చూడంగానే జడ్జీగారి దగ్గరకొచ్చిన ఫిర్యాదీల లాగా.. లాయరు, ఫిర్యాదీల లాగా ఇద్దరూ చెప్పసాగారు.

''చూడు నాన్నా! వద్దంటూంటే'' నాగ్ అన్నాడు.

''ముందు నోరు మూసుకొని ఈ పాలు తాగు. కొంచెం హార్లిక్స్ కలిపినందుకే తాగనంటున్నాడు వీడు.. చూడండి'' అంది సరళ.

''ఆ గ్లాసు ఇటివ్వు సరళా! నేను తాగిస్తానులే.'' అంటూ సరళ చేతిలో గ్లాసు తీసుకున్నాను. ఇంటి పనులలో ఒక్కోసారి ఆడవాళ్ళు కూడా అలసిపోయి ఉంటారు. వాళ్ళకి కొంత రెస్ట్ ఇస్తూండాలి.

''పాలు తాగితే బలం వస్తుంది నాగ్! ఇందులో హార్లిక్స్ కూడా కలిపింది మీ అమ్మ. ఇది తాగితే శరీరానికి మంచి బలం. ప్రొటీన్స్.. విటమిన్స్.. ప్రొద్దున్న నువ్వు అడిగావే శక్తి.. బలం.. అని.. అవి అన్నీ వస్తాయి. తాగాలి మరి'' కన్న తల్లిలా చేయలేనిది.. తండ్రిగా నేను సాధించాలి.. అనుకుంటూ పాలగ్లాసు వాడి నోటి దగ్గర పెట్టాను.

''నాకొద్దు'' అంటూ రెండడుగులు వెనక్కి వేశాడు నాగ్.

''మీరుండండి. మీకు తెలీదు. వాడిలా తాగడు. రెండు తగిలించి అయినా తాగిస్తాను'' అంది సరళ.

''నేనిందాకే చెప్పానా? శక్తికోసం పాలే త్రాగనవసరంలేదని'' అరిచాడు నాగ్.

''మరింకేం తాగుతావ్? పాలు తాగకుండా?'' కొంచెం గట్టిగానే అడిగాను నేను.

''యావండీ! వద్దు..'' అంటూ ఏదో అనబోతున్న సరళని చూసి.. నువ్వుండు సరళా! పిల్లలవైపునుంచి వారు చెప్పేది కూడా వినాలి కదా!'' అంటూ సరళని వారించాను.

అంతేమరి.. కొత్త అనుభవాలు ఎలా వస్తాయి?

''టాబ్లెట్లు వేసుకొంటాను.'' స్థిరంగా చెప్పాడు నాగ్.

''టాబ్లెట్సా! నాకు తెలీదే! నీకెలా తెలుసు?'' అడిగాను.

''టి.వి.లో చూపిస్తున్నారుగా!'' చెప్పాడు నాగ్.

ఓహో! టి.వి. పరిజ్ఞానమా! ఏదైనా కొత్త ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఏమో! అయినా నాకు తెలీనిది ఏమిటబ్బా అనుకొన్నాను. ''సరే అవేంటో చెప్పు?'' అన్నాను.

''ఓజోమెన్! శక్తికీ, తృప్తికీ నిర్వచనం.. ఓజోమెన్ అని టి.వి.లో చెప్పడం లేదూ!'' నాగ్ చెప్పుకుపోతున్నాడు.

ఇది రెండో అనుభవం.

• • •

టి.వి. అనేది ఒక శక్తివంతమైన మీడియం. తెలుస్తూనే ఉంది కదా. లోయర్ క్లాసులు చదివే పిల్లలు వార, మాస పత్రికలు చదివి అర్థం చేసుకొనే స్టేజిలో ఉండరు. అందుకని ఆయా పత్రికలలో ఇటువంటి అసభ్యకర మాటలు, సన్నివేశాలు ఉన్నా.. ఒక ఏజ్ గ్రూప్‌లో ఉన్న వారికి అర్థంకాదు కాబట్టి సరిపోయింది. కాని టి.వి.లో ప్రాక్టికల్‌గా చూపించటం.. మాటలతో చెప్పటం వలన.. పిల్లలకి తెలీని విషయాలు తెలియటం.. అది కూడా మిడిమిడి జ్ఞానం.

ఈనాడు టి.వి. అనేది ప్రతి ఇంటిలో ఒక భాగం అయిపోయింది. మనం ఉపయోగించుకునే విధానాన్ని బట్టి టి.వి.ని, విజ్ఞానదాయకంగా, లేదా వినాశదాయకంగా మలచుకోవచ్చు. కాని నేడు వస్తున్న ప్రోగ్రాములను చూస్తుంటే పాజిటివ్ థింకింగ్ కష్టమనిపిస్తోంది.

నేటి నుంచి ఒక తండ్రిగా నా కొడుకు బాధ్యతలని సక్రమంగా నిర్వర్తించదలచుకున్నాను. ఇంకా నాలాంటి తండ్రులెంతమందో? వారందరినీ కూడగట్టుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు మార్గం వేయాలనుకొంటున్నాను. ఇదంతా సాధ్యమవుతుందో? లేదో? నాకు తెలీదు. ఒకరంటూ ముందుకు నడిస్తే మరికొందరు నామార్గంలోకి తప్పకుండా వస్తారని నాకు నమ్మకం ఉంది.

అన్నింటి కన్నా ముందు నేను చేయవలసింది.. ఈ టి.వి.ని అమ్మేయటం.

★

## తెలుసుకుందాం... రండి!

★ కొరియాలోని ప్రజలు ప్రతిరోజు సుమారు 30,000 పాముల్ని తింటారు.

★ మనకి తెలియకుండానే నాలుగు వారాలకొకసారి మన స్కిన్ రాలిపోతూ వుంటుంది.

★ యు.ఎస్.ఎ. ప్రెసిడెంట్ విలియమ్ టాఫ్ట్ చాలా లావుగా వుండేవాడు. అంటే సుమారు మనం నలుగురు పట్టేందుకు వీలుగా వుండే బాత్‌టబ్‌ని అతనొక్కని కోసమే కట్టించుకున్నాడు. అంటే వూహించండి ఎంత లావో!

★ టిబెట్‌లోని రాన్సిడ్‌యాక్ మాంసాన్ని శరీరానికి రబ్ చేసుకుంటే వార్మ్‌గా వుంటుందిట. అక్కడి ప్రజలు అలానే చేస్తారు.

★ ఓ కప్పని మనం హిప్నటైజ్ చేయొచ్చు తల్చుకుంటే.

★ న్యూయార్క్‌లోని ఎంపైయిర్ స్టేట్ బిల్డింగ్ అతి పొడవైనది. అయితే సుమారు సంవత్సరానికి 500 సార్లయినా మెరుపులకి గురి అవుతుంది. అయినా చెక్కుచెదరదీ బిల్డింగ్!

★ కూల్‌డ్రింక్స్ కంటే హాట్‌డ్రింక్స్ మన శరీరాన్ని కూల్‌గా వుంచుతాయి.

★ ఓ మనిషి పీల్చే వాసనకి పందరెట్లు ఎక్కువగా ఓ కుక్క వాసనలు పసిగట్టగలదిట.

★ ఇంగ్లాండ్‌లో వోన్లీ సీనియర్ సిటిజన్స్ కోసం మాత్రమే గ్లైడర్స్ వున్నాయి. హాయిగా ఆకాశంలో వీరు కోరుకుంటే అలా షికారు చేసిరావచ్చు. 90 ఏళ్ళవాళ్ళు కూడా గ్లైడర్ ఎక్కొచ్చుట. మనదేశం కూడా వస్తే బావుండును కదా.

- రాధ

